

సరూర్‌నగర్‌లో వీరహనుమాన్ విజయయాత్రకు స్వాగతం పలుకుతున్న ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ శ్రీవాణిఅంజన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



హస్తినాపురం డివిజన్ టీకేఆర్ కమాన్ వద్ద అన్నప్రసాద వితరణను ప్రారంభిస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్



ఎస్బీహెచ్ కాలనీలోని హనుమాన్ ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి

శోభాయమానంగా..

హనుమాన్ విజయ యాత్ర



కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

చంపాపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరహనుమాన్ విజయయాత్ర శోభాయమానంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీభువనేశ్వరీ పీఠం, చిదానంద ఆశ్రమం పూజ్యస్వామి కమలానంద భారతీస్వామి చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో నిత్య పూజలందుకుంటున్న ధ్యానాంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయం ముందు మందమల్లమ్మ చౌరస్తా ఇన్నర్‌రింగ్ రోడ్‌లో విజయయాత్ర బైక్ ర్యాలీని కమలానంద భారతీస్వామి జెండా ఊపి ప్రారంభించారు. వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడారు. జైహనుమాన్, జైశ్రీరాం నినాదాలతో ర్యాలీ మందమల్లమ్మ చౌరస్తా, చంపాపేట చౌరస్తా మీదుగా ఐఎస్‌సదన్, సైదాబాద్, సరూర్‌నగర్ పోస్టాఫీస్ చౌరస్తా నుంచి హుడా కాంప్లెక్స్, కొత్తపేట చౌరస్తా, చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్ మీదుగా ముందుకు సాగింది. సరూర్‌నగర్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక నుంచి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వీరహనుమాన్ విజయ యాత్రకు స్వాగతం పలికారు. సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక నుంచి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్, బీజేపీ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు, మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్, ఆకుల అరవింద్ హనుమాన్ విజయ యాత్రకు స్వాగతం పలికారు.



బాలాపూర్‌లోని పురాతన దేవతలగుట్టపై గల స్వయంభూ హనుమాన్ ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు



హనుమాన్‌ను దర్శించుకుంటున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి

హయత్‌నగర్: హయత్‌నగర్ అయ్యప్ప ఆలయం నుంచి హనుమన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, విశ్వహిందు పరిషత్, బీజేపీ, ఏబీవీపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. యువకులు జై హనుమాన్ అంటూ బైకు ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ హయత్‌నగర్ ఓల్డ్ విలేజీతో పాటు కాలనీలలో జై హనుమాన్ నినాదాలు చేస్తూ కొనసాగింది.

వనస్థలిపురం: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్‌లోని ఎంఈరెడ్డి గార్డెన్స్ నుంచి హనుమాన్ ఆలయం వరకు నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కనులపండువగా జరిగింది. ముందుగా ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జెండాను ఊపి శోభాయాత్రను ప్రారంభించారు.

విశ్వంభర చిత్ర యూనిట్ ఆధ్వర్యంలో..

మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభర చిత్ర యూనిట్ సభ్యులు శనివారం కర్మన్‌ఘాట్‌లోని ధ్యానాంజనేయస్వామి దర్శనం కోసం కదిలివచ్చారు. యూవీ కియేషన్స్ చిత్ర నిర్మాత విక్రమ్‌రెడ్డి, దర్శకుడు వశిష్ట, పాటల రచయిత రామజోగయ్యశాస్త్రీ, కెమెరామెన్ చోటా కే నాయుడుతో పాటు పలువురు ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. చిత్రంలోని రామరామ పాటను ఆలయంలో వారు ఆవిష్కరించారు.

విశ్వంభర చిత్ర యూనిట్ సభ్యులకు ఈవో ఎస్.లావణ్య స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. అదే విధంగా సీనియర్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడు యువ హీరో ఆకాష్‌పూరీ ధ్యానాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పూజలు

చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయాన్ని శనివారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సందర్శించారు. ధ్యానాంజనేయస్వామి సన్నిధిలో వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు, అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో లావణ్య ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు ప్రసాదాలను అందజేశారు.

రాముడికి అండగా నిలిచిన అంజన్న : సబిత

సరూర్‌నగర్: సత్యం, ధర్మం నిలబెట్టడం కోసం అనుక్షణం శ్రీరాముడికి అండగా నిలిచిన ఆంజనేయుడు హైందవ ధర్మ పరిరక్షకుడిగా పేరుగాంచాడని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. శనివారం బడంగ్‌పేట్ కార్పొరేషన్ బాలాపూర్‌లోని పురాతన దేవతలగుట్టపై గల స్వయంభూ హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయం ఎదుట వీరహనుమాన్ విజయయాత్ర ర్యాలీని ప్రారంభిస్తున్న కమలానంద భారతీస్వామి



బాలాపూర్ దేవతలగుట్టపై వేడుకల్లో మాజీ మేయర్ పారిజాతా నర్సింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



జిల్లెలగూడ మంద మల్లమ్మచౌరస్తా వద్ద హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్



కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో విశ్వంభర చిత్రంలోని రామరామ పాటను విడుదల చేస్తున్న పాటల రచయిత రామజోగయ్యశాస్త్రీ, నిర్మాత, డైరెక్టర్, కెమెరామెన్



మలక్‌పేటలో రాష్ట్ర వెండర్స్ అండ్ హాకర్స్ ట్రేడ్ యూనియన్ అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటమోహన్, గండి జగన్‌యాదవ్, కృష్ణయాదవ్



గుంటి జంగయ్యనగర్‌కాలనీలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కాలనీవాసులు

స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హయత్‌నగర్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరులో 200మంది మహిళలకు స్థానిక మాజీ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి మూడు నెలలుగా కుట్టు శిక్షణ, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించారు. శిక్షణ పూర్తి కావడంతో శనివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. ఇద్దరు పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ మహిళలు కుట్టు శిక్షణ, బ్యూటీషియన్ ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి యాదిరెడ్డి, ధన్‌రాజ్‌గౌడ్, బలవంతరెడ్డి, రమేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, బుచ్చిరెడ్డి, లక్ష్మన్, బాల్‌రాజ్‌గౌడ్, పాండు, మధుసూదన్‌రెడ్డి, పోచయ్య, యాదగిరి పాల్గొన్నారు.

రూ.75లక్షలతో నందిహిల్స్‌లో రోడ్ల అభివృద్ధి

సరూర్‌నగర్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి ప్రత్యేక చొరవతో మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని నందిహిల్స్‌లో రోడ్ల అభివృద్ధికి దాదాపు రూ.75లక్షలు హెచ్ఎండీయే నిధులు మంజూరయ్యాయని 9వ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రామిడి నర్సిరెడ్డి చెప్పారు. సదరు నిధులతో చేపట్టనున్న రెండు రోడ్ల పనులు(రోడ్ నం.1, 2) శనివారం ప్రారంభం కాగా, కాలనీ ప్రతినిధులతో కలిసి ఆయన రోడ్డు పనులు పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హామూనాయక్, నందిహిల్స్ ఫేజ్-1 అధ్యక్షుడు చల్లా సురేందర్‌రెడ్డి, ఫేజ్-2 అధ్యక్షుడు ఆనందం, ప్రతినిధులు రవీందర్‌నాయక్, సురేశ్‌గుప్తా, రాజేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, విజయలక్ష్మి, పాండునాయక్ పాల్గొన్నారు.


బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మెరుగైన సేవలు

● డీజీఎం సౌత్ దినేష్

వనస్థలిపురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి విశేష కృషి చేస్తున్నట్లు ఆ సంస్థ డీజీఎం సౌత్ దినేష్ తెలిపారు. ఆటోనగర్‌లోని బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్సేంజ్ వద్ద వినియోగదారుల సర్వీస్ క్యాంప్‌ను శనివారం నిర్వహించారు. ఈ క్యాంపుకు బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు హాజరై పలు సమస్యలపై సలహాలు, సూచనలు పొందారు. అనంతరం దినేష్ మాట్లాడుతూ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. అతి త్వరలోనే 5జీ సేవలను కస్టమర్లకు అందుబాటులోకి తీసుకవచ్చి, టారిఫ్ ధరలను కూడా తగ్గించి అందరికి అందుబాటులో ఉండేవిధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఏజీఎంలు పి.శ్రీనివాస్ రెడ్డి, రవికిషోర్, రాముల, రాంజీ తదితరులు పాల్గొన్నారు.



బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల క్యాంపులో పాల్గొన్న డీజీఎం సౌత్ దినేష్



మాట్లాడుతున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కృష్ణ

రాజ్యాధికారంతోనే బీసీల సమస్యల పరిష్కారం

● రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

కొత్తపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రాజ్యాధికారంతోనే వెనుకబడిన తరగతు ల ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. న్యూనాగోల్‌లోని ప్రజా సంఘాల కార్యాలయం ఎస్ఏ డాంగే భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి(బీహెచ్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జనగణనతో పాటు, కులగణన బీసీ జనాభా ప్రాతిపదికన విద్యా ఉపాధి, చట్ట సభల్లో రిజర్వేషన్ల అమలు జరగాలి- అనే అంశాలపై శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజాసంఘాలు, కుల సంఘాలు, వృత్తిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసయ్య, వివిధ సంఘాల నాయకులు రాసమల్ల బాలకృష్ణ, శ్యామల యాదగిరి, శ్రీహరి, కట్ట ఈశ్వరయ్య, దండు నిరంజన్, కృష్ణ, రాములు, మల్లేష్, పద్మ, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

● సీతారాములకు తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రంగారెడ్డి



పసుమాములలో సీతారాములకు తలంబ్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి దంపతులు

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పసుమాములలోని రామగిరిగుట్టపై సీతారాముల కల్యాణం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆలయంలో సీతారాములకు ప్రత్యేక పూ జలు నిర్వహించిన అనంతరం రాత్రి కల్యాణ మండపంలో వేద పండితుల మంత్రోచ్చరణలు, వందలాది మంది భక్తుల సమక్షంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొత్తపల్లి జైపాల్‌రెడ్డి ఆహ్వానం మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దంపతులు క ల్యాణ వేడుకలకు హాజరై సీతారాములకు తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భం గా ఆలయ కమిటీ వారికి స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ చెవుల స్వప్నచిరంజీవి, మాజీ జడ్పీటీసీ బింగి దేవదాసు గౌడ్, మాజీ సర్పంచ్ శంకరయ్యగౌడ్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుంతపల్లిలో..

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గుంతపల్లిలో శుక్రవారం రాత్రి సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా హాజరై కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. సీతారాములకు తలంబ్రాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కరిమెల వెంకటేష్, వరలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కరాచారి, మాజీ జడ్పీటీసీ దేవదాసుగౌడ్, పెద్దలు భూక్తైలాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇటుక, ఇసుక లారీల యజమానుల

సమస్యల పరిష్కారానికి కృషి : మధుయాష్కీ

వనస్థలిపురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇటుక, ఇసుక లారీల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. శనివారం ఆటోనగర్‌లోని ఇటుక, ఇసుక లారీల అడ్డా వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి మధుయాష్కీగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆటోనగర్ ఇటుక, ఇసుక లారీల యజమానలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆటోనగర్ ఇసుక లారీల పార్కింగ్ స్థలం విషయంలో గతంలో కొంతమంది ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నిస్తే వారిని తాను హెచ్చరించి అడ్డుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్‌యాదవ్, కుట్ల నర్సింహయాదవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కనకాల శ్యాం, జాజుల లింగంగౌడ్, పానుగంటి విజయ్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్‌గౌడ్, సత్యనారాయణ, లారీల అసోసియేషన్ ప్రతినిధులు నర్సింహగౌడ్, మోడం కిషన్‌గౌడ్, జగదీశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

చంపాపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హఫీజ్‌బాబానగర్‌కు చెందిన ర్యాపిడో రైడర్ సయ్యద్ షర్ఫొద్దీన్(32) 7నెలల కిందట ఇంటి నుంచి బయటకు వెళ్లి నేటికి ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పలు ప్రాంతాలలో వెతికినా అతని ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పద్మయ్య తెలిపారు.

వుడ్‌వర్క్‌షాప్‌లో అగ్ని ప్రమాదం : రూ.20లక్షల ఆస్తి నష్టం

సరూర్‌నగర్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని శ్రీనిలయ టౌన్‌షిప్ సమీపంలో గల ఓ వుడ్‌వర్క్ షాప్‌లో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం చోటచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ దీనికి కారణమని తేలింది. ఇక్కడి వెంకటాద్రి నివాస్‌లో నివసించే బాలబ్రహ్మాచారి మూడేళ్లుగా శిశిర వెడ్‌వర్క్ అండ్ వుడ్ కార్వింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఎప్పటిలాగే ఇద్దరు వర్కర్లను అక్కడే ఉంచి షాపు బంద్ చేసి వెళ్లిపోయాడు. రాత్రి 11.30గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తలెత్తి మంటలు అంటుకున్నాయి. స్థానికులు గమనించి షాపులో ఉన్న ఇద్దరు వర్కర్లను అప్రమత్తం చేయడంతో వారు బయటకు వచ్చేశారు. అనంతరం మంటలు పెద్ద ఎత్తున ఎగిసి షాపు అంతటికీ వ్యాపించడంతో పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది రెండు ఫైరింజన్లతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే అందులోని టేకుతో పాటు షెడ్డు కూడా పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మంటలు భారీగా ఎగిసి పడడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనలో దాదాపు రూ.20లక్షలు ఆస్తి నష్టం జరిగినట్టు బాలబ్రహ్మాచారి పేర్కొన్నాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు మీర్‌పేట్ పోలీసులు తెలిపారు.

దైవభక్తి ఉన్న వారికే ఆలయ కమిటీల్లో స్థానం : కేఎల్ఆర్

ఎల్బీనగర్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): దైవభక్తి, దేవుడి పట్ల నమ్మకం ఉన్నవారికే ఆలయ కమిటీల్లో స్థానం కల్పించామని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నూతన పాలకవర్గం శనివారం ప్రమాణ స్వీకారం చేసింది. ఆలయ ఈవో ఉమారాణి నూతన పాలకవర్గంచే ప్రమాణం చేయించారు. నూతన పాలకవర్గం చైర్మన్ తలాటి రమేష్‌నేత, ఇతర పాలకవర్గం సభ్యులు కలిసికట్టుగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. అంతకు ముందు కేఎల్ఆర్‌తో పాటు ఎమ్మెల్యే బొగ్గారపు దయానంద్, పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డిలు ఆంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్‌రావు, ధన్‌రాజ్‌గౌడ్, సురేష్, లింగస్వామి గౌడ్ పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నిక

రంగారెడ్డి జిల్లా కోర్టులు : రసవత్తరంగా సాగిన ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్. ప్రతాప్‌రెడ్డి 1119 ఓట్లతో సమీప ప్రత్యర్థి సునితా బర్ల(585)పై 534 ఓట్లతో గెలుపొందారు. శుక్రవారం సాయంత్రం వరకు పోలింగ్ జరుగగా సాయంత్రం మొదలైన ఓట్ల లెక్కింపు అర్ధరాత్రి వరకు సాగింది. ఎన్నికల ఫలితాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధీకొండ రవీందర్ ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా కొమ్మూరి గాల్‌రెడ్డి 799 ఓట్లు సాధించి తన సమీప ప్రత్యర్థి బొడ్డు రమేష్‌కుమార్(669)పై 130 ఓట్లతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా బాసెట్టి కార్తీక్ 1469 ఓట్లు సాధించి వొడ్యారపు రవికుమార్‌పై 875 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. లైబ్రరీ సెక్రెటరీగా జక్కుల వెంకటయ్య 947 ఓట్లతో గెలుపొందగా, కోశాధికారిగా కరణం ప్రశాంత్ 1327 ఓట్లతో గెలుపొందారు. స్పోర్ట్స్ కల్చరల్ సెక్రెటరీగా అంతటి స్వామి 1479 ఓట్లతో విజయం సాధించారు. మహిళా ప్రతినిధిగా పలుసం అనసూయ 1550 ఓట్లు సాధించి గెలుపొందారు. కార్యవర్గసభ్యులుగా ధరావత్ జ్యోతి(1257), నూనె భాగ్య(1009), మండలాపురం సునిత(953), బి. సుఖేందర్‌రెడ్డి(925), రాజశేఖర్‌గౌడ(906), బోరంపేట చంద్రశేఖర్(862), బన్నె మల్లేష్(801)లు ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధీకొండ రవీందర్ ప్రకటించారు.